మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వై నేత ప్రేమ్‌కుమార్

ప్రశ్నించే హక్కు మాకున్నది

- బీఆర్ఎస్ యూత్ నేత ప్రేమ్‌కుమార్
- ప్రజల పక్షాన కోట్లాడుతునే ఉంటాం

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 4: అధికార పార్టీ నాయకుల తప్పుచేస్తే ప్రశ్నించే హక్కు మాకుందని బీఆర్ఎస్‌వై నేత గుండు ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి జైలుకు పంపే విషసంస్కృతి మానుకోవాలన్నారు. ప్రజా క్షేత్రంలో ఒక్కసారైనా గెలవని మీరు మమ్మల్ని విమర్శించడం సిగ్గు చేటన్నారు. ప్రజల పక్షాన కొట్లడుతూనే ఉంటాం.. మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొల్లి రామ్మోహన్‌పై వ్యతిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. జైలులో ఉన్న రామ్మోహన్ కడిగిన ముత్యంలా బయటకు వస్తాడనీ ధీమా వ్యక్తం చేశారు. సిరిసిల్ల నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేకే మహేందర్ రెడ్డి ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. ఇక్కడ నెల కొల్పల్సిన యారణ్ డిపోను పక్క నియోజకవర్గానికి పంపినా ఘనత మహేందర్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజా సౌమ్యానికి వ్యతిరేకంగా పనిచేస్తూ మమ్మల్ని భయపెట్టాలని చూస్తే ఊరుకొమని హెచ్చరించారు. కడారి నవీన్, జీవన్, అసాని శ్రీకాంత్ రెడ్డి, బెంద్రం పవన్ రెడ్డి, పూర్ణ చందర్, కూతురి బాలిరెడ్డి, రంగు అఖిల్, అఫ్రోజ్ , నరేశ్ పాల్గొన్నారు.

ఈవో వినోద్‌రెడ్డిని సన్మానిస్తున్న లలితా సేవా సమితి సభ్యులు

రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డికి సన్మానం

వేములవాడ టౌన్, డిసెంబర్ 4: కార్తీకమాసం ప్రారంభం నుంచి డిసెంబర్ ఒకటి వరకు రాజన్న ఆలయంలో కార్తీకమాస సామూహిక దీపోత్సవంలో స్వామివారి సేవకు అవకాశం కల్పించినందుకు గాను బుధవారం శ్రీ లలితా సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై ఆలయ ఈవో వినోద్‌రెడ్డితో పాటు ఏఈవో శ్రవణ్, జయకూమారీని శాలువాతో సన్మానించారు. నెల రోజుల పాటు ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై సామూహిక దీపోత్సవంలో ప్రతి రోజూ లింగాకారం, ఓం, స్వస్తిక్ ఆకారంలో దీపోత్సవం నిర్వహించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా గడీల ప్రవీన్‌కుమార్ S/o. కీ।శే॥ సత్తయ్య నివాసం: ముదిరాజ్‌వీధి, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ముదిరాజ్ వీధిలో 90.00 చ.గ.లలో గల RCC గృహము నెం. 2-4-85 & 3-1-114 (పాతవి), 2-5-53 (కొత్తది) గల దానిని SHUBHAM HOUSING DEVELOPMENT FINANCE CO.LTD కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ గడీల ప్రవీన్‌కుమార్ గారు ఇట్టి ఇంటిని గడేల@ గడీల ప్రసాద్ S/o. కీ।శే॥ సత్తయ్య R/o. ముదిరాజ్‌వీధి వేములవాడ గారి నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 6739/2024 ద్వారా ఖరీదు చేసినారు మరియు రిజిస్టర్డ్ సవరణ దస్తావేజు నెం. 6922/2024 ద్వారా సవరణ చేసుకున్నారు. ఇట్టి డాక్యుమెంట్ యొక్క ఒరిజినల్ లీంక్ డాక్యుమెంట్లు రిజిస్టర్డ్ సేలేడీడ్ నెం. 500/1975, రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్‌నెం. 3816/2009 గలవి పోయినవని గడీల ప్రవీన్‌కుమార్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్ పై లేదా పై ప్రాపర్టీ పై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేనిచో ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో శుభం హౌజింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కం.లి. కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎమ్మెన్నూ ముకరంపుర, కరీంనగర్. **సెల్: 9666077777, 9141499999.**

PUBLIC NOTICE

General public are hereby Informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist.Rajanna Siricilla** agreed to accord Loan to Salmala Sandya W/o.Raju, Aged: 35 Yrs, Occ: Business R/o. H.No. 6-57/19, Ashoknagar, Chinthakunta (Rural) Karimnagar. (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (7) days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Plat No.1, Open Place, Area: 359.00 Sq.Yds, Or Equls to 300.15.Sq.mts. in Sy.No. 532 Situated at Dumala V/o. Yellareddypet M/o. Rajanna Sircilla Dist. Bounded by: **North:** 18' Wide Road, **South:** Plot No.2 of Bandi Yellaiah, **East:** 18' wide Road, **West:** 60' wide veernapalli Road.

Sd/-**R. JAGADISHWER RAO**
ADVOCATE, Nizamabad.

PUBLIC NOTICE

General public are hereby Informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist.Rajanna Siricilla** agreed to accord Loan to Bura Devanand S/o.Pochaia, Aged: 48 Yrs, Occ: Business R/o.H.No.1-17,Marupaka V/o. Vemulawada M/o. Rajanna Sircilla. (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (7) days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Plat No.204, Area: 180.00 Sq.Yds, Or 150-50 Sqmts, Open Plat No.205, Area: 150-00 Sqyds or 125-41 Sq.Mts Total Area:330 Sq.yds. or 275.91 Sq.Mts in Sy No . 220 C, ఆ Situated at Thippapuram Revenue village at Vemulawada Mandal,Rajanna Sircilla
Bounded by: **North:** 20 Feet wide Road, **South:** Open Plat no. 203, **East:** Land of Principals, **West:** 20 feet wide Road.

Sd/-**R. JAGADISHWER RAO**
ADVOCATE, Nizamabad.

PUBLIC NOTICE

General public are hereby Informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist.Rajanna Siricilla** agreed to accord Loan to Kolapuram Renuka W/o.Narsaiah, Aged: 37 Yrs, Occ: Business R/o.H.No.3-59/1, Chandrampeta, Sircilla, Town & Mandal Rajanna Sircilla Dist. (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (7) days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Tiled Roof house with open place bearing H.No. 3-3-133 Area: 400 Sq.yds or Equ to 334-44 Sq.Mts (Tiled plinth Area:441-44 Sq.fts) Situated at Kumar Galli of Sircilla Town & Mandala, Rajanna Sircilla Dist.
Bounded by: **North:** Open place of Sandari Kari Bharath, **South:** 8' wide Road, **East:** 11' wide Road, **West:** H.No.3-3-131 of B.Radha & House of S.Radhakrishna.

Sd/-**R. JAGADISHWER RAO**
ADVOCATE, Nizamabad.

PUBLIC NOTICE

General public are hereby Informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist.Rajanna Siricilla** agreed to accord Loan to Kalluri Chanddhanaa D/o.Kylasam, Aged: 42 Yrs, Occ: Business R/o.H.No. 5-3-105,Pathipaka Veedhi, Sircilla, Rajanna Sircilla (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (7) days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Open place , Area: 302-5 Sq.yds or Equ to 254-1 Sq.Mts. in Sy No.1538/C,Near to the H.No. 3-7-31/A, Shanthinagar/Meharnagar, Sircilla proper & Mandal , Rajanna Sircilla Dist.
Bounded by: **North:** Road, **South:** Open Place of Nellutla Balaiah, **East:** Open place of Gudla Sunil & Others, **West:** Open place of others.

Sd/-**R. JAGADISHWER RAO**
ADVOCATE, Nizamabad.

PUBLIC NOTICE

General public are hereby Informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist.Rajanna Siricilla** agreed to accord Loan to Mandati Devaiah S/o.Yellaiah, Aged: 51 Yrs, Occ: Business R/o.H.No.2-46/1, Akkapalle, Dumala V/o. Yellareddpet M/o. Rajanna Sircilla (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (7) days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Plat No. 6, Area: 200.50 Sq.yds, Equl to 167-64 Sq.mts, in Sy No. 532, Situated at Dumala V/o.Yellareddypet M/o.Rajanna sircilla Dist.
Bounded by: **North:**Plot No.5 of L.Laxman, **South:** Plot No. 7 of Bhukya Gajan, **East:** 18' wide Road, **West:** 60' wide Road to Veernapelli

Sd/-**R. JAGADISHWER RAO**
ADVOCATE, Nizamabad.

PUBLIC NOTICE

General public are hereby Informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist.Rajanna Siricilla** agreed to accord Loan to Thadkapelli Venkataswamy S/o.Yellaiah, Aged: 41 Yrs, Occ: Business R/o.H.No.1-104, Somarampet Repaka V/o.Ellanthakunta Mandal (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (7) days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Tiled House H.No. 2-54/3, with open place, Area: 242 Sq.yds, Equ to 203.28 Sq.mts (Tiled Plinth Area: 707.5 Sq.Fts) in Sy No. 296. Situated at Pochamaa Street at Ellanthakunta Proper & Mandal, Rajanna Sircilla Dist.
Bounded by: **North:**Open place of Manda Yellaiah & Others, **South:** GP Road, **East:** GP Road, **West:** House of open place of Thatipelli LingaReddy.

Sd/-**R. JAGADISHWER RAO**
ADVOCATE, Nizamabad.

మాట్లాడుతున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రవి గౌడ్

గురుకుల బాటతో కాంగ్రెస్‌కు వణుకు

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 4 : విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ చేపట్టిన గురుకులబాట కార్యక్రమంతో కాంగ్రెస్‌లో వణుకు మొదలైందని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం.. తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఏడాదికాలంలో 53 మంది విద్యార్థులు మరణించారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇన్ని సంఘటనలు అయినా, ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదని విమర్శించారు. బీజేపీ నాయకులు గురుకులాల బాట పేరుతో మేం హాస్టల్‌లో సమస్యలు తెలుసుకోవడానికి వెళ్తే మమ్మల్ని సంఘ విద్రోహ శక్తులుగా అడ్డుకొని అరెస్టు చేయడం దారుణమన్నారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్లో అధికారులతో సమీక్ష నిర్వహించి, రివ్యూ చేయాలన్నారు. విద్యార్థులకు బీఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుందన్నారు. జిల్లా నాయకులు మట్టి శ్రీనివాస్, నాయకులు అనిల్, సాయి, శ్రీకాంత్, దేవరాజు, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

లో లెవల్ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్

వేములవాడ, డిసెంబర్ 4 : వేములవాడ పట్టణంలోని బతుకమ్మ తెప్ప వద్ద మూలవాగు నుంచి తిప్పాపూర్ వైపు వెళ్లేందుకు లో లెవల్ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఆయన బతుకమ్మ తెప్ప వద్ద పరిశీలించారు. తిప్పాపూర్ బస్టాండ్ వైపు నిర్మించిన పార్క్‌ను కూడా చెక్ డ్యామ్ వరకు పొడిగించి, సుందరీకరించేందుకు కూడా అనుమతుల కోసం అంచనాలు వేయాలని సూచించారు. తిప్పాపూర్‌లోని ఆటో కార్మికుల కోసం అవసరమైన షెడ్డు ఏర్పాటు కూడా స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో రాజేశ్వర్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, డీఈ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, రాజు, రవి గౌడ్ తదితరులు ఉన్నారు.

పేరుకే ప్రజాపాలన.. నడిచేదంతా కార్పొరేట్ పాలన

జిల్లా అధ్యక్షుడు కరుణాకర్

పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న తాజామాజీ సర్పంచ్‌లు

కలెక్టరేట్, డిసెంబర్ 4 : కాంగ్రెస్ ప్రభుత్వానిది పేరుకే ప్రజాపాలనని.. నడిచేదంతా కార్పొరేట్ పాలన అని జిల్లా అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణా కర్ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు దాదాపు 5 కి.మీ పాదయాత్రగా వెళ్లారు. కలెక్టరేట్ వద్ద మాజీ సర్పంచ్‌లతో కలిసి ధర్నా చేశారు. అనంతరం కరుణాకర్ మాట్లాడు తూ, సర్పంచుల పెండింగ్ బిల్లులు అడుగుతే రాష్ట్రం దివాలా తీసిందని మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. మరి మీరు చెప్పిన లెక్క ప్రకారం.. ఏడాది కాలంలో రూ. 60 వేల కోట్లు ఈ ఏడాది కాలంలో కిస్తీల రూపంలో మిత్తి కట్టడానికే అయినాయని ఎలా చెప్పారని ప్రశ్నించారు. మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లుల విషయంలో పల్లెల్లో గ్రామ ప్రజలను మద్దతు కూడకట్టు కొని, సమాజంలో ఉన్న ఉద్యమకారుల మద్దతు కూడ గట్టుకొని పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని ఈ సం దర్భంగా హెచ్చరించారు. 9వ తేదీ నుంచి నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లోనైనా మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై చర్చించి, విడుదల చేయాలని, తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే ఈ నెల 27 నుంచి అమరవీరుల స్తూ పం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దు మ్మ అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శివజ్యోతి, గౌరవ సలహాదారుడు రమేశ్, మల్లేశం, గంగాధర్, దేవయ్య, జిల్లా కార్యదర్శి నరసయ్య, లక్ష్మణ్, నారాయణ, సంయుక్త కార్యదర్శి సుమతి, శ్రీనివాస్, ఎల్లం, ఎల్లం, కేశవరావు, సంతోష్ రెడ్డి, మహేందర్, సర్పంచులు ఉన్నారు.

ముందస్తుగా మాజీ సర్పంచ్ అరెస్ట్

చందుర్తి, డిసెంబర్ 4: మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు పాద యాత్ర చేపట్టేందుకు సిద్ధం కాగా, తాజా మాజీ సర్పంచ్‌ల జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్ము అంజయ్యను చందుర్తి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సాయంత్రం సొంత పూచీ కత్తుపై వదిలిపెట్టారు. అంజయ్య మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో సర్పంచుల ఉద్యమాన్ని ఆపలేరని, ఇప్ప టికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

రుద్రంగి, డిసెంబర్ 4 : మండలకేంద్రంలోని ప్రభుత్వ భూమి 428 సర్వే నంబర్‌లో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను తహసీల్దార్ శ్రీలత అధికారులతో కలిసి బుధవారం కూల్చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా బుధవారం ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తుండగా, గ్రామంలోని ప్రభుత్వ భూమి 428 సర్వే నంబర్‌లో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణం చేపట్టడంతో అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ భూమి 428 సర్వే నంబర్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న తహసీల్దార్

న్యాస్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఈవో జగన్ మోహన్‌రెడ్డి

న్యాస్ సెంటర్ పరిశీలన..

బోయినపల్లి, డిసెంబర్ 4 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న న్యాస్ (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) పరీక్షా కేంద్రాన్ని బుధవారం బోయినపల్లి లోని ఆనంద్ విద్యానికేతన్ హైస్కూల్‌ల్లో నిర్వహించగా, జిల్లా విద్యాధికారి బీ జగన్ మోహన్‌రెడ్డి పరిశీలించారు. జిల్లాలోని 85 పాఠశాలల్లోని 95 మంది విద్యార్థుల శాంపిళ్లను తీసుకొని వారి సామర్థ్యాలను పరీక్షించినట్లు తెలిపారు. దీంతో పాటు ఉపాధ్యాయుల ప్రశ్నావళి, విద్యార్థుల ప్రశ్నావలి, పాఠశాలల్లో స్థితి గతుల ప్రశ్నావలి ఎన్‌సీఏఈఆర్టీ మార్గ దర్శకాలకు అనుగుణంగా ఈ న్యాస్ (పరాక్) పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఆయన వెంట మండల ఇన్‌చార్జి విద్యాధికారి ఎన్ ప్రవన్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ఆనందం, పరిశీలకుడు బాల్ రాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

వేములవాడ, డిసెంబర్ 4 : యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని బైపాస్‌లో మారటి తిరుపతి దివ్యాంగుడు ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన పేపర్ ప్లేట్ల తయారీ పరిశ్రమను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తను దివ్యాంగుడననే ఆలోచన మనసులో పెట్టుకోకుండా ప్రభుత్వమిచ్చే ప్రోత్సాహకంతో పేపర్ ప్లేట్ పరిశ్రమను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. యువత తిరుపతిని ఆదర్శంగా తీసుకుని స్వయం ఉపాధిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసాచారికి డాక్టరేట్ రావడంపై హర్షం

ముస్తాబాద్, డిసెంబర్ 4 : నామాపూర్ ఆదర్శ పాఠశాలలో టీజీటీ సైన్స్ టీచర్‌గా పని చేస్తున్న ప్రతాపురం శ్రీనివాసాచారి జవహార్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నుంచి బయోటెక్నాలజీలో డాక్టరేట్ పొందాడు. కాగా, బుధవారం పాఠశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఆయనను శాలువాతో సన్నానించి, శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాసాచారి మాట్లాడుతూ డాక్టరేట్ రావడంపై సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింహరాజు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 4: ఆటో డ్రైవర్ల సమస్యల నిరస కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఏడో తేదీన ఆటో బంద్ కార్యక్రమానికి అందరు మద్దతివ్వాలని ఆటో యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. బుధవారం అందుకు సంబంధించిన పోస్టర్‌ను గొల్లపల్లిలో ఆవిష్కరించారు. ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత తమకు అనేక ఇబ్బందు లెదుర్కుంటున్నామని తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడ ఆటో యూనియన్ నాయకులు తలారి దేవరాజు, నమిలి కొండ సతీశ్, నీరటి శ్రీనివాస్, దేవాగౌడ్ ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను చేయాలి

గంభీరావుపేట, డిసెంబర్ 4 : ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మండలాధ్యక్షుడు ఇబాదుల్లా ఖాన్ కోరారు. మండల కేంద్రంలోని స్థానిక అమర వీరుల స్తూపం వద్ద బుధవారం ఆటో యజమానులు, డ్రైవర్లతో కలిసి బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యజమానులు, డ్రైవర్లు అశోక్, ముజాయిద్, మహేష్, బద్రి, దేవయ్య తదితరులు ఉన్నారు.

ఏటీసీ సెంటర్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెంపొందుతాయి



ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, కలెక్టర్

రుద్రంగి, డిసెంబర్ 4: మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటుతో మండలంతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు ఆయన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అధికారులు, నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ వెళ్లే యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా ట్రైనింగ్ ఇవ్వనుండడంతో వారికి తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించారు. సమస్యలపై ఆరా తీశారు. ప్లేగ్రౌండ్ సరిగా లేదని వారు చెప్పగా ఆటస్థలం చదును చేయాలని, ఆటలకు కావాల్సిన సామగ్రిని అందించాలని ఎంపీడీవోకు కలెక్టర్ సూచించారు. పాఠశాలలో హిందీ టీచర్ లేరని విద్యార్థులు తెలుపగా వెంటనే భర్తి చేయాలని డీఈవోను కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, ఏఎంసీ చెర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తర్రె మనోహర్, మోహన్‌రెడ్డి, అభిలాష్, యాదయ్య, నర్సరెడ్డి, లచ్చిరెడ్డి, గండి నారాయణ, పల్లి గంగాధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి 6 అబద్ధాలు.. 66 మోసాలు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, డిసెంబర్ 4 : ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాటల గారడీతో 6 అబద్ధాలు 66 మోసాలతో ఏడాది పరిపాలన పూర్తి చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ విమర్శించారు. బుధవారం ఆయన వేములవాడలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటి ప్రజలకు అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు రైతు భరోసా అందివ్వలేదని, కనీసం కొనుగోలు చేయాల్సిన వడ్ల కేంద్రాల్లో కూడా దళారులే దాన్యం కొనుగోలు చేస్తున్న తీరు ఈ అసమర్థ పరిపాలనకు నిదర్శనమన్నారు. నాలుగు లక్షల ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కాక ప్రస్తావనే మరిచారని విమర్శించారు. రానున్న రోజుల్లో ఆరు అబద్ధాలు 66 మోసాలపై ప్రజల్లో ఎండగడతామన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోపు బాలరాజు, నామాల శేఖర్, రాహుల్, పరమేశ్, రాకేశ్, రాజేందర్ ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

బోయినపల్లి, డిసెంబర్ 4 : సీఎం కప్ క్రీడలను గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈవో వినోద్‌కుమార్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ గ్రామ, మండల స్థాయి క్రీడల త్రిమెన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మండల ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కప్ 2024 గాను గ్రామస్థాయిలో డిసెంబర్ 7, 8న, మండల స్థాయిలో ఈ నెల 10 నుంచి 12 వరకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, మెగా యోగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో 14 ఏండ్ల నుంచి 36 ఏండ్లలోపు యువత పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జయశీల,